బుధవారం
21-08-2024
# ముందడుగు
దినపత్రిక
సంపుటి: 1, సంచిక: 431 పేజీలు: 4 | ₹6
EPAPER.MUNDADUGU.COM
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..
Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

## ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలు అమర్చాలి

- విజిటర్స్ సంఖ్యపై పరిమితి ఉండాలి
- వైద్యులు తిరిగి విధుల్లోకి రావాలి
- వైద్యుల భద్రతపై సుప్రీం కీలక సూచనలు

ముందడుగు ఢిల్లీ:

పశ్చిమబెంఆల్ కోల్‌కతా వైద్యురాలి అత్యాచార ఘటన కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది భద్రత విషయమై ఆసుపత్రులు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిపాదించింది. అలాగే నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు తిరిగి విధుల్లోకి రావాలని ఈ సందర్భంగా కోరింది. ఘటన జరిగిన ఆర్‌జీ కార్ ఆసుపత్రి వద్ద సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలతో భద్రత కల్పించాలని ఆదేశించింది.




ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు అందించే గదుల వద్ద అదనపు భద్రతా ఏర్పాటు చేయాలి. ఆసుపత్రుల్లోకి ప్రమాదరక వస్తువులు రాకుండా బ్యాగేజీ స్క్రీనింగ్ చేయాలి. పేషంట్లు కాకుండా.. లోపలికి వచ్చే విజిటర్స్ సంఖ్యపై పరిమితి ఉండాలి. రద్దీని నిర్వహించడానికి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి. వైద్యులు, నర్సులకు రెస్ట్ రూమ్‌ల వసతి కల్పించాలి. అక్కడ బయోమెట్రిక్, ఫేషియల్ రికగ్నిషన్ ఏర్పాట్లు ఉండాలి. ఆసుపత్రి ప్రాంగణంలోని అన్ని ప్రాంతాల్లో సరిపడా వెలుతురు ఉండాలి. అలాగే సీసీ కెమెరాలను అమర్చాలి. రాత్రి పది నుంచి తెల్లవారుజామున ఆరు గంటల మధ్యలో రవాణా సదుపాయం కల్పించాలి. బాధ, సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్క్‌షాపులను నిర్వహించాలి. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి ప్రతి మూడునెలలకోసారి ఆడిట్ చేపట్టాలి. POSH Act (మహిళా ఉద్యోగులందరికీ సురక్షితమైన పనివాతావరణాన్ని కల్పించడం) వైద్య సంస్థలకు వర్తిస్తుంది కాబట్టి.. అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలి. వైద్యనిపుణలకు అత్యవసర పరిస్థితుల కోసం హెల్ప్‌లైన్ నంబర్స్ అందుబాటులో ఉంచాలి.

"మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లే. ఈ రోజుల్లో చాలామంది యువ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరం" అని విచారణ సందర్భంగా వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు.. టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. వైద్యుల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై మూడు వారాల్లోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని ధర్మాసనం ఈ కమిటీని సూచించింది. అలాగే రెండు నెలల్లోగా తుది నివేదిక సమర్పించాలని వెల్లడించింది.

## కన్న కుమారుడి ఎదుటే తల్లిపై అత్యాచారం

- దారుణానికి పాల్పడ్డ ఆరుగురు దుర్మార్గులు
- బెంగళూరు నగర శివారులో దారుణ సంఘటన

03






## విప్లవాత్మక మార్పులకు రాజీవ్ శ్రీకారం

దేశానికి టెక్నాలజీ పరిచయం చేశాడు
రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో రేవంత్‌రెడ్డి


ముందడుగు తెలంగాణ:

దేశంలోని పలు సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆయన హయాంలోనే బలోపేతం అయ్యాయని తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

మిగతా 2లో

## మరిన్ని ప్రయోగాలకు ఇస్రో సిద్ధం

- రాళ్లు, మట్టి తీసుకువచ్చే లక్ష్యంతో ముందుకు
- రానున్న ఐదేళ్లలో దాదాపు 70 ఉపగ్రహ ప్రయోగాలు
- ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి




ముందడుగు జాతీయం:

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చంద్రుడిపై అన్వేషణలో భాగంగా అనేక ప్రయోగాలు చేస్తున్న అక్కడ నుంచి రాళ్లు, మట్టి తీసుకువచ్చే లక్ష్యంతో మరిన్ని ప్రయోగాలకు

మిగతా 2లో



### నాలుగేళ్ల బాలికలపై స్వీపర్ లైంగిక దాడి

మిగతా 2లో



### మీ శారీరక అవసరాలు తీర్చడానికి మేమున్నాం

మిగతా 3లో



### నగర పౌరుడికి నరకమే..

మిగతా 4లో



### రోజు ఒక్క అరటిపండు ఎన్నో లాభాలు..!

మిగతా 5లో

ముందడుగు
బుధవారం, 21-08-2024, హైదరాబాద్

## స్పామ్ కాల్స్, మెసెజ్‌లపై
# ట్రాయ్ ఉక్కుపాదం

- సెప్టెంబర్ 1 నుంచి నిఘా, నియంత్రణ
- అన్ని టెలికాం కంపెనీలకు పలు ఆదేశాలు




ముందడుగు జాతీయం: మెసేజింగ్ సర్వీసులను వినియోగించుకుని జరిగే మోసపూరిత విధానాల నుంచి యూజర్లను రక్షించేందుకు స్పామ్ కాల్స్, మెసేజ్‌లపై ఉక్కుపాదం మోపేందుకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ సిద్ధమైంది. ఇందులో భాగంగా 14 సిరీస్‌తో ప్రారంభమయ్యే టెలీ మార్కెటింగ్ కాల్స్‌ను బ్లాక్ చెయిన్ సాయంతో పనిచేసే డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీకి మార్చాలనని టెలికాం కంపెనీలకు సూచించింది. ఇందుకు సెప్టెంబర్ 30ని గడువుగా నిర్దేశించింది. దీనివల్ల టెలీ మార్కెటింగ్ కాల్స్‌ను నిఘా, నియంత్రణ సాధ్యపడుతుందని ట్రాయ్ పేర్కొంది.

సెప్టెంబర్ 1 నుంచి అన్ని టెలికాం కంపెనీలు.. వెబ్‌సైట్ లింకులు, ఏపీకే ఫైల్స్, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లతో కూడిన సందేశాలు పంపించకూడదని ఆదేశాల్లో పేర్కొంది. వైట్ లిస్ట్ కాని కాల్‌బ్యాక్ నంబర్లు ఉన్నా ఆ సందేశాలు నిలిపివేయాలని సూచించింది. మెసేజ్‌లు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుసుకునేందుకూ కొత్త నిబంధనలను జారీ చేసింది. టెలీమార్కెటింగ్ చైన్‌తో సరిపోని, గుర్తు తెలీని నంబర్ల నుంచి వచ్చే సందేశాలను నవంబర్ 1 నుంచి పూర్తిగా రిజెక్ట్ చేయాలని సూచించింది. రోజురోజుకూ పెరుగుతున్న స్పాట్ కాల్స్‌ను నియంత్రించడంపై ట్రాయ్ దృష్టిసారించింది.

## నాలుగేళ్ల బాలికలపై స్వీపర్ లైంగిక దాడి

**ఆందోళనలతో స్తంభించిన థానె నగరం ▪ రైల్వేట్రాక్‌లపై నిరసన, నిలిచిపోయిన రైళ్లు**



ముందడుగు థానె: మహారాష్ట్రలోని బద్లాపూర్‌లోని ఒక ప్రఖ్యాత పాఠశాలలో నాలుగేళ్ల బాలికలపై ఒక స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ఘటనను నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళనకు దిగారు. దాంతో థానె నగరం స్తంభించింది. ఆందోళనకారులు రైల్వేట్రాక్‌లపైకి రావడంతో స్థానిక రైళ్లను నిలిపివేశారు. ఈ ఘటనలో స్వీపర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బద్లాపూర్‌లోని పాఠశాలలో ఇటీవల ఈ లైంగిక వేధింపుల ఘటన జరిగింది. నాలుగేళ్ల వయసున్న ఇద్దరు బాలికలు టాయిలెట్ ఉన్న సమయంలో.. దానిని శుభ్రం చేసే వంకతో ఒక స్వీపర్ వారివద్దకు వెళ్లి అనుచితంగా ప్రవర్తించాడు. ఒక బాలిక అంతర్గత అవయవాల వద్ద నొప్పిగా ఉందని తల్లిదండ్రులకు చెప్పడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మరో బాలిక పాఠశాలకు వెళ్లాలంటే భయపడింది. వైద్యుల వద్దకు తీసుకెళ్లగా వారిపై వేధింపులు జరిగినట్లు తేలింది. దీనిపై పోలీసులను ఆశ్రయించగా.. వారిని నుంచి తొలుత స్పందన రాలేదు. చివరకు శుక్రవారం రాత్రి కేసు నమోదైంది. విచారణ అనంతరం నిందితుడిని అరెస్టు చేశారు. దర్యాప్తులో భాగంగా పాఠశాల నిర్వహణలో లొసుగులు బయటకు వచ్చాయి. బాలికల టాయిలెట్ నిర్వహణకు మహిళలను కేటాయించలేదని, పలు సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని వెల్లడైంది. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రైల్వే ట్రాక్‌లపై ఆందోళనకారుల నిరసనతో రైళ్లు నిలిచిపోయాయి. ఈ పరిణామాలపై స్పందించిన బాలల హక్కుల జాతీయ కమిషన్.. దర్యాప్తు నిమిత్తం బద్లాపూర్‌కు ఒక బృందాన్ని పంపాలని నిర్ణయించింది.

## విప్లవాత్మక మార్పులకు రాజీవ్ శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)
ఈ సందర్భంగా భారాస నేతలపై సీఎం మండిపడ్డారు. అధికారం పోయినా.. వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. డిసెంబర్ 9లోపు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మారుస్తామని ప్రకటించారు.

## మరిన్ని ప్రయోగాలకు
# ఇస్రో సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)
సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా చంద్రయాన్ 4, చంద్రయాన్ 5 డిజైన్లు పూర్తైనట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు. ప్రస్తుతం ఇవి ప్రభుత్వ ఆమోదం పొందే ప్రక్రియలో ఉన్నాయని చెప్పారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. రానున్న ఐదేళ్లలో ఇస్రో దాదాపు 70 ఉపగ్రహ ప్రయోగాలు చేపట్టనుందని చెప్పారు.

"చంద్రుడిపై అన్వేషణ కోసం వరుస ప్రయోగాలు చేపడుతున్నాం. ఇప్పటికే చంద్రయాన్ 3 పూర్తయ్యింది. చంద్రయాన్ 4, 5 డిజైన్లు పూర్తయ్యాయి. ప్రభుత్వ ఆమోదం పొందే ప్రక్రియలో ఉన్నాయి. రానున్న కాలంలో ఇస్రో మొత్తంగా 70 శాటిలైట్ ప్రయోగాలు చేపట్టనుంది. ఇందులో వివిధ శాఖల అవసరాల కోసం తక్కువ ఎత్తులో చేపట్టే నావిక్ INSAT 4D, రిసోర్స్‌శాట్, కార్టోశాట్ వంటి ప్రయోగాలున్నాయి" అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రగ్రహం కోసం చేపట్టాల్సిన మిషన్‌ను తాత్కాలికంగా నిలిపివేశామన్నారు. మానవ రహిత గగన్‌యాన్ ప్రాజెక్టు ఈ ఏడాది డిసెంబరులో చేపట్టే అవకాశం ఉందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని విభాగాల రాకెట్లు శ్రీహరి కోటకు ఇప్పటికే చేరుకున్నాయని చెప్పారు. మరోవైపు చంద్రయాన్ 4 మిషన్ 2028లో చేపట్టే అవకాశం ఉన్నట్లు ఇస్రో ఇదివరకే వెల్లడించింది.

## నిమిషానికి 693
## రాఖీలు విక్రయించారు

**బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలు రికార్డ్ సేల్స్**

ముందడుగు జాతీయం: రాఖీ పండగ రోజు సోదరుడికి రాఖీ కట్టాలనే అక్కా, చెల్లెళ్లు తపించిపోతారు. సోదరుడు ఎక్కడ ఉన్నా.. క్షణాల్లో రాఖీలను, గిఫ్ట్‌లను అందించే సదుపాయం క్విక్ కామర్స్ సంస్థల రూపంలో అందుబాటులోకి వచ్చింది. దీంతో రక్షాబంధన్ వేళ బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలు 'పండగ' చేసుకున్నాయి. రికార్డు సేల్స్‌ను నమోదు చేశాయి. రక్షాబంధన్ సందర్భంగా గతేడాది కంటే మెరుగైన విక్రయాలు నమోదు చేసినట్లు బ్లింకిట్ ప్రకటించింది. ఒకరోజులో అత్యధిక ఆర్డర్లు నమోదయ్యాయని బ్లింకిట్ సీఈఓ అల్బిందర్ దిండ్సా పేర్కొన్నారు. సగటున నిమిషానికి 693 రాఖీలు విక్రయించినట్లు తెలిపారు. చాక్లెట్ సేల్స్ కూడా విపరీతంగా పెరిగాయన్నారు. రక్షాబంధన్ సందర్భంగా తమ సేవలపై ఉంచిన నమ్మకానికి గానూ కృతజ్ఞతలు తెలియజేశారు.

స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సైతం మెరుగైన అమ్మకాలు నమోదు చేసింది. రాఖీలతో పాటు సోదరుడికి గిఫ్ట్‌లు ఇచ్చే ఆనవాయితీ కారణంగా తమ ప్లాట్‌ఫామ్‌పై పర్ఫ్యూమ్ ఆర్డర్లు ఏకంగా 646 శాతం పెరిగినట్లు స్విగ్గీ సహ వ్యవస్థాపకుడు ఫణి కిషన్ తెలిపారు. చాక్లెట్ల తర్వాత అత్యధికంగా గిఫ్ట్‌లుగా ఇచ్చినవి ఇవేనని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ముంబయి నుంచి ఎక్కువ ఆర్డర్లు వచ్చాయని, ముంబయికి చెందిన ఓ వ్యక్తి రూ.11,320 విలువైన వస్తువులను తన సోదరికి రాఖీ గిఫ్ట్‌గా పంపించాడని తెలిపారు. అందులో బొమ్మలు, చాక్లెట్లతో పాటు కొన్ని సౌందర్య ఉత్పత్తులు అందులో ఉన్నట్లు చెప్పారు.

ముందడుగు
బుధవారం, 21-08-2024, హైదరాబాద్

# ఆ డాక్టర్ ఫోటోలు, వీడియోలు, పేరు వాడొద్దు..

- సోషల్ మీడియా పోస్టులు కూడా తొలగించాలి
- సుప్రీంకోర్టు కఠిన ఆదేశాలు జారీ




ముందడుగు జాతీయం;
పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తాలో మెడికోపై అత్యాచారం దేశ ప్రజలను కలచివేస్తోంది. సోషల్ మీడియా వేదికగా మెడికోకు మద్దతుగా అనేక పోస్టులు వెలుస్తున్నాయి. అయితే ఇందులో కొన్నిరకాల పోస్టులపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కోల్‌కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ ఆండ్ హాస్పిటల్ వైద్యురాలి అత్యాచారం ఘటనపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఆమె పేరుతో పాటు ఫోటోలు, వీడియోలతో వార్తలు ప్రసారం చేయడం, సోషల్ మీడియాలో పెట్టడంపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే బాధితురాలికి సంబంధించిన వివరాలను, ఫోటోలు, వీడియోల ప్రసారాన్ని నిలిపివేయాలని మీడియా సంస్థలను... సోషల్ మీడియా పోస్టులను తొలగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వైద్యురాలి అత్యాచారం ఘటనను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. మంగళవారం చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జెబి పర్దివాల, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే బాధితురాలి వివరాలు, ఫోటోలు,వీడియోలను ప్రసారం చేయడంపై లాయర్లు అభ్యంతరం వ్యక్తం చేసారు. దీంతో వెంటనే బాధితురాలి వివరాలను, ఫోటోలు, వీడియోలను తొలగించాలని న్యాయమూర్తులు ఆదేశించారు.

# బాలికలు లైంగిక కోరికలు అణుచుకోవాలి

## కలకత్తా వివాదాస్పద తీర్పును కొట్టివేసిన సుప్రీంకోర్టు

ముందడుగు జాతీయం:
బాలికలు తమ లైంగిక వాంఛలను నియంత్రించుకోవాలంటూ గత సంవత్సరం ఓ తీర్పు సందర్భంగా కలకత్తా హైకోర్టు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారం సుప్రీంకోర్టును చేరడంతో తాజాగా కీలక తీర్పు వెలువరించింది. ఆ వివాదాస్పద తీర్పును కొట్టివేస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఆ కేసులో నిందితుడికి వేసిన శిక్షను పునరుద్ధరిస్తున్నట్లు స్పష్టం చేసింది. బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు గానూ బెంగాల్‌కు చెందిన ఓ వ్యక్తికి కింది కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ వ్యక్తి కలకత్తా హైకోర్టును ఆశ్రయించాడు. గతేడాది అక్టోబరులో దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. సంచలన తీర్పు వెలువరించింది. బాలిక అతడితో ఇష్టపూర్వకంగానే సాన్నిహిత్యాన్ని కొనసాగించిందన్న కారణంతో అతడిని నిర్దోషిగా ప్రకటించింది. ఆ సందర్భంగా న్యాయస్థానం కొన్ని సూచనలు చేసింది. ''కేవలం రెండు నిమిషాల లైంగిక ఆనందం కోసం చూసుకుంటే.. సమాజం దృష్టిలో




బాలికలు పరాజితులుగా మిగిలిపోతారు. కిశోరప్రాయ బాలికలు తమ లైంగిక వాంఛలను నియంత్రించుకోవాలి'' అని సూచించింది.

దీనిపై అప్పట్లో పెద్దఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ సూచనలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. మరోవైపు, నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో అప్పీలు దాఖలు చేసింది. వీటిపై గతంలో విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం కోర్టు సూచనలపై అసహనం వ్యక్తంచేసింది. న్యాయమూర్తులు తీర్పుల్లో ప్రవచనాలు చెప్పరాదని పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై తీర్పు వెలువరించింది. నిందితుడిని నిర్దోషిగా పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనబెట్టింది. అతడి శిక్షను పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించింది. అంతేగాక.. కోర్టులు తీర్పులు ఎలా రాయాలన్న దానిపై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది.

# కన్న కుమారుడి ఎదుటే తల్లిపై అత్యాచారం

ముందడుగు బెంగుళూరు:
ఎన్ని కఠిన చట్టాలు వచ్చినా మహిళలపై దారుణాలు మాత్రం ఆగడం లేదు. కన్న కుమారుడి ముందే అతని తల్లి (42)పై ఆరుగురు సామూహిక అత్యాచారానికి తెగించిన దారుణ ఘటన బెంగళూరు నగర శివారు చంద్రాలేఅవుట్ ఠాణా పరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఆ యువకుడ్ని కట్టివేసి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ క్రూర ఘటనకు ఇద్దరు మహిళలు కూడా సహకారాన్ని అందించారు. అత్యాచారానికి పాల్పడిన నిందితులను రౌడీషీటర్లు జోసెఫ్, శ్రీనివాస్, జతిన్, విఘ్నేష్, సయ్యద్ షాబుద్దీన్, మాదేశ్‌గా గుర్తించిన పోలీసులు సోమవారం ఉదయమే వారిని అరెస్టు చేశారు. వారికి సహకరించిన మహిళలు సౌమ్యా ప్రతాప్, స్వాతిలను కటకటాల



వెనక్కి నెట్టారు. అత్యాచార బాధితురాలిపై చరవాణులు, గొలుసు చోరీలకు పాల్పడిన ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న నిందితులు ఆమె నుంచి చోరీ సొత్తును దోచుకునేందుకు వచ్చి, అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణను నిర్వహించి నిందితులను అరెస్టు చేశారు. బాధితురాలిని చికిత్స కోసం విక్టోరియా ఆసుపత్రిలో చేర్పించారు.

# మీ శారీరక అవసరాలు తీర్చడానికి మేమున్నాం

## బలవంతంగా ఎవరినైనా రేప్ చేయొద్దు ■ సెక్స్ వర్కర్ల ప్రతినిధి కీలక వ్యాఖ్యలు

ముందడుగు కలకత్తా:
కలకత్తా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య ఘటనపై సెక్స్ వర్కర్లు కూడా అఘాయిత్యాలు చేయవద్దని కోరుతూ రోడ్డు ఎక్కి ప్రదర్శనలు చేస్తున్నారు. కలకత్తాలోని సోనాగచి ప్రాంతం సెక్స్ వర్కర్లకు ప్రసిద్ధి. అక్కడి సెక్స్ వర్కర్లు భారీ ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ కుటుంబానికి తమ సంఘిభావం తెలిపారు. ఈ సందర్భంగా సెక్స్ వర్కర్ల ప్రతినిధి కీలక వ్యాఖ్యలు చేశారు. అత్యాచారం చేసేందుకు మహిళల్ని వేదించవద్దని వేడుకున్నారు. అలాంటి శారీరక అవసరాల కోసం అయితే తామున్నామని గుర్తు చేస్తున్నారు. మీలాంటి వారికి శారీరక అవసరాలు తీర్చడానికి



తామున్నామని.. బలవంతంగా ఎవరినైనా రేప్ చేయడం మంచిది కాదన్నారు. సోనాగచి దేశంలో ఎక్కువ మంది సెక్స్ వర్కర్లు ఉండే ప్రాంతంగా గుర్తింపు పొందింది. సోనాగచ్చి రెడ్లైట్ ఏరియాలో సుమారు 11వేల మంది సెక్స్ వర్కర్లు ఉన్నారు. ఇక్కడకు రోజూ 30 వేల మంది విటులు వస్తుంటారని అంచనా. వీరంతా విధి లేక ఈ వృత్తిలోకి వచ్చారు. వ్యభిచారం చట్టబద్ధం కాకపోయినప్పటికీ.. ఈ విషయంలో వారి ఉపాధిని ప్రభుత్వాలు దెబ్బతీయవు. మహిళలపై జరుగుతున్న అరాచకాలతో వీరు కూడా మథన పడుతున్నారు. అందుకే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పిలుపునిస్తున్నారు.

# ది అల్టిమేట్ పార్టీ స్మార్ట్‌ఫోన్

## ఒప్పో ఎఫ్27 5జీ



ముందడుగు హైదరాబాద్:
కొత్త హాలో లైట్‌ని కలిగి ఉన్న ఒప్పో స్మార్ట్‌ఫోన్- ఎఫ్27 5జీని భారతదేశంలో విడుదల చేస్తున్నట్లు ఒప్పో ఇండియా ప్రకటించింది. మీరు వినే సంగీతానికి అనుగుణంగా స్మార్ట్‌ఫోన్ వెనుక భాగంలో ఎల్ఈడిల సర్కిల్, అలాగే అధునాతన ఏఐ కెమెరా ఫీచర్లు మీరు స్నేహితులతో షేర్ చేయగలిగిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేయగల సరదా పార్టీ చిత్రాలను కలెక్ట్ చేసుకునేందుకు ఇది మిమ్మల్ని అనుమతిస్తుంది. అంబర్ ఆరెంజ్ మరియు ఎమరాల్డ్ గ్రీన్ అనే రెండు రంగుల్లో, 128జీబి స్టోరేజ్‌తో రూ.22,999లకు మరియు 256జీబీ వేరియంట్‌కు రూ.24,999ధరలో ఒప్పో ఎఫ్27 5జీ లభిస్తుంది.

నూతన ఒప్పో ఎఫ్27 5జీలో ఒప్పో ఎఫ్27 ప్రో+ నుంచి అప్‌గ్రేడ్ చేసిన కాస్మోస్ రింగ్ డిజైన్‌ను కలిగి ఉంది. అది దాని కెమెరా మాడ్యూల్ చుట్టూ నడుస్తుంది. కానీ ఇప్పుడు మీ పార్టీ వాతావరణాన్ని మెరుగుపరచేందుకు మ్యూజిక్ బీట్‌లతో సమకాలీకరించే డైనమిక్ హాలో లైట్‌తో వస్తుంది. ఫోన్‌ను మీ డెస్క్‌పై ముఖం కింద ఉంచినప్పుడు మీకు సందేశాలు మరియు అప్‌డేట్లను నిశ్శబ్దంగా తెలియజేసేందుకు ఈ హాలో లైట్ కాన్ఫిగర్ చేస్తుంది.

# ఫేస్ మ్యాచ్‌ను పరిచయం చేసిన ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్

Payments
Bank

ముందడుగు హైదరాబాద్:
వినియోగదారుల ఖాతాలను రక్షించేందుకు మెరుగైన భద్రతా ఫీచర్, ఫేస్ మ్యాచ్‌ను ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఆవిష్కరించింది. వినియోగదారుని ప్రవర్తన, లావాదేవీల విధానం, ప్రాంతం, సారూప్య నమూనా చారిత్రక డేటా, పరికరం, మొబైల్ యాప్ ఆధారిత సిగ్నల్‌ల నుంచి పలు ఇన్‌పుట్‌లు మరియు సిగ్నల్‌ల ఆధారంగా ప్రతి సేవింగ్స్ బ్యాంక్ ఖాతా వినియోగదారుకు ఉన్న ముప్పు స్కోర్‌ను లెక్కించేందుకు ఫేస్ మ్యాచ్ అధునాతన మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగిస్తుంది.

ఈ ఫీచర్ గురించి ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ అనుబ్రత బిశ్వాస్ మాట్లాడుతూ, "ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌లో సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్‌ను అందించడం మా లక్ష్యంలో ప్రధానమైనది. ఫేస్ మ్యాచ్ పరిచయం ద్వారా మా వినియోగదారులను రక్షించడంలో మా నిబద్ధతను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది అని అన్నారు.




# నగర పౌరుడికి నరకమే..

- వర్షానికి వణుకుతున్న హైదరాబాద్
- ఎక్కడికక్కడే నిలిచిపోతున్న ట్రాఫిక్

ముందడుగు హైదరాబాద్:
భారీ వర్షా లతో భాగ్యనగరం అతలాకుతలమైంది. మంగళవారం నగరంలో మరోసారి కుండపోత వర్షం కుమ్మరించింది. సోమవారం కురిసిన వర్షా నికే ఇంకా నగరవాసులు కోలుకోలేదు. మళ్లీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు వణికిపోతున్నారు. మంగళవారం సాయంత్రం పంజాగుట్ట, బేగంపేట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో కురిసిన వర్షా నికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎటు చూసిన మోకాళ్లలోతు వరద నీటి ప్రవాహంతో వాహనదారులు నరకయాతన పడ్డారు. పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.. జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం, డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి.

### ఇళ్లలోకి వరద నీరు

సికింద్రాబాద్ లోని జవహర్ నగర్, పాపయ్య నగర్, సంతోష్ నగర్ లో వర్షపు ఇళ్లలోకి వచ్చి చేరింది. అటు, మలక్‌పేట ప్రధాన రహదారి రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంకటేశ్వరనగర్, ఇందర్‌సింగ్ నగర్, వాణినగర్‌లలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ప్రశాంతి నగర్ వద్ద నాలా పొంగి రహదారుల్లోకి వరద నీరు ప్రవహిస్తోంది. భారీ వర్షా నికి సనత్ నగర్ నుంచి వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చింది.



### చెరువులను తలపించే రోడ్లు

మంగళవారం తెల్లవారు జాము 3గంటల నుంచి మొదలైన వర్షం మధ్యాహ్న సమయంలో కాస్త ఊరటించింది. ఇక సాయంత్రానికి ఒక్కసారిగా మబ్బులు కమ్మేసి కుమ్మరించింది. హైదరాబాద్ వ్యాప్తంగా ఒక్కసారిగా ఉరుములు,మెరుపులతో వర్షం పడింది. ఏకదాటిగా కురిసిన వర్షా నికి నగరంలో ఎక్కడ చూసిన ఆగి ఉన్న నీళ్లతో చెరువులను తలపించింది. ఎక్కడ మ్యాన్ హోల్ ఉందో.. ఎక్కడ రోడ్డులు ఉన్నాయో తెలియకుండా పోయింది.

ముందడుగు
బుధవారం, 21-08-2024, హైదరాబాద్



## సౌత్‌లో ప్రయోగాలు చేస్తున్న జాన్వీ కపూర్

ప్రజెంట్ సౌత్ మీద ఫోకస్ చేస్తున్న జాన్వీ కపూర్, నార్త్‌లో ఇంత వరకు చేయని ప్రయోగాలు దక్షిణాదిలో చేసేందుకు రెడీ అవుతున్నారు. నార్త్‌లో నటిగా మంచి పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ అన్న ట్యాగ్ మాత్రం పొందలేకపోయారు. అందుకే సౌత్‌లో ఆ క్రెడిట్ కోసం కష్టపడుతున్నారు జాన్వీ. త్వరలో దేవరకు జోడిగా సౌత్ ఆడియన్స్‌ను పలకరించబోతున్నారు జూనియర్ శ్రీదేవి జాన్వీ కపూర్.

అందుకే సౌత్‌లో ఆ క్రెడిట్ కోసం కష్టపడుతున్నారు జాన్వీ. త్వరలో దేవరకు జోడిగా సౌత్ ఆడియన్స్‌ను పలకరించబోతున్నారు జూనియర్ శ్రీదేవి జాన్వీ కపూర్. ఈ సినిమాలో పల్లెటూరి అమ్మాయిగా డిఫరెంట్ రోల్ ప్లే చేస్తున్నారు.

విలేజ్ గర్ల్ క్యారెక్టరే అయినా గ్లామర్ యాంగిల్ మాత్రం మిస్ అవ్వకుండా జాగ్రత్త పడుతున్నారు. దేవర సెట్స్ మీద ఉండగానే రామ్ చరణ్‌కు జోడీగా నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు ఈ బ్యూటీ.

బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో జాన్వీ లుక్‌కు సంబంధించిన న్యూస్ ఫిలిం సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. ఆర్సీ 16లో జాన్వీ డీ గ్లామరస్ లుక్‌లో కనిపించబోతున్నారట.

ఆల్రెడీ లుక్ టెస్ట్ కూడా పూర్తి చేసిన బుచ్చిబాబు, ఆడియన్స్‌కు షాక్ ఇచ్చే రేంజ్‌లో జాన్వీ గెటప్‌ను ప్లాన్ చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఈ రెండు సినిమాలతో సౌత్‌లో సెటిల్ అవ్వటమే కాదు, పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్ హీరోయిన్ ట్యాగ్ సాధించేందుకు కష్టపడుతున్నారు జాన్వీ కపూర్.



## రోజు ఒక్క అరటిపండు ఎన్నో లాభాలు..!

- మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి రక్షిస్తాయి..
- అరటిపండ్లలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ పుష్కలం

ముందడుగు ఆరోగ్యం: అరటిపండ్లను చాలా మంది ఇష్టంగా తింటారు. ముఖ్యంగా వీటిని మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ లేదా మధ్యాహ్నం భోజనం తర్వాత చాలా మంది తింటుంటారు. నిజానికి మీరు రోజూ ఒక అరటిపండును తిన్నారంటే మీ ఆరోగ్యానికి ఏ డోకా ఉండదు. అవును ఒక్క అరటిపండు మీకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అరటిపండ్లలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి రక్షిస్తాయి.

### మంచి ఆరోగ్యం..

అరటిపండ్లలో ఫ్రక్టోజ్, కార్బోహైడ్రేట్లు, గ్లూకోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు మెండుగా ఇవి మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. అరటిపండ్లలో ఫైబర్ కంటెంట్ కూడా ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. అలాగే మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను నయం చేయడానికి సహాయపడుతుంది. అరటిపండ్లలో విటమిన్ సి, విటమిన్ బి6, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు ఈ పండులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

### రక్తపోటు నియంత్రణ..

అరటిపండును తింటే రక్తపోటు పెరుగుతుందన్న భయం కూడా ఉండదు. ఎందుకంటే ఇది రక్తపోటును నియంత్రించడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. ఈ పండులో ఉండే పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కడుపు పూతలను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది.

### ఎముకలకు బలం..

అరటి పండ్లను తింటే ఎముకలు బలంగా అవుతాయి. దీనిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఈ పండ్లను రెగ్యులర్ గా తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బలంగా ఉంటాయి. అరటిపండ్లలో విటమిన్ సి, బి6 కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఇమ్యూనిటీ పవర్ ను పెంచడానికి సహాయపడతాయి.

### బరువు తగ్గొచ్చు..

అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం కూడా ఉంటుంది. ఇది మన ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఈ పండులో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన చర్మాన్ని హెల్తీగా ఉంచుతాయి. అరటి పండ్లను తింటే మన మూత్రపిండాల పనితీరు మెరుగుపడుతుంది. ఎందుకంటే దీనిలో ఉండే పొటాషియం మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే ఈ పండులో ఉండే ఫైబర్ కంటెంట్ కడుపును తొందరగా నింపుతుంది. అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. జీవక్రియను పెంచి మీరు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.